జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 3 | మార్చి | 2026 | పేజీలు: 12


11

కాచాపూర్ స్ఫూర్తిగా ప్రతి పాఠశాల మెరుగైన భోజనం అందించాలి


ఏఐ ఆధారిత ఫోటో
11

# రంగసాగర్ గ్రామంలో మత్తు సామ్రాజ్యం

కాసుల కక్కుర్తిలో అధికారులు..
కాలగర్భంలో సామాన్యుల ప్రాణాలు !
అధికారుల అండదండలు..
మామూళ్ల పండగ!
యువత భవిష్యత్తు చిన్నాభిన్నం:

అక్కడ చట్టం చుట్టమైంది.. అధికార యంత్రాంగం అక్రమార్కులకు అండగా నిలిచింది. రంగసాగర్ గ్రామంలో గుడుంబా విక్రయాలు ఇప్పుడు ఒక కుటీర పరిశ్రమలా వర్ధిల్లుతున్నాయి. గల్లీ గల్లీలో గుడుంబా ప్యాకెట్లు విచ్చలవిడిగా దొరుకుతుంటే, ఎక్సైజ్ శాఖ మాత్రం అంతా బాగుంది అన్నట్లుగా నటించడం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది.


5

## ప్రజావాణికి 164 దరఖాస్తుల రాక
అర్జీలు స్వీకరించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



# పుష్కర ఏర్పాట్ల ప్రతిపాదనలు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశం

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):
2027 గోదావరి మహా పుష్కరాల నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా పుష్కరాలు నిర్వహించబడనున్న నేపథ్యంలో జిల్లాకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు నిర్వహించేందుకు ఘాట్‌ల నిర్మాణం, రహదారి విస్తరణ, విద్యుత్ వెలుగులు, పార్కింగ్ సదు-పాయాలు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. గోలివాడ, మంథని, గోదావరిఖని, సుందిళ్ల ప్రాంతాల్లో గోదావరి నది ప్రవాహం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమగ్ర ప్రణాళిక రూపొందించి ప్రభు త్వానికి త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డీసీపీ రాం రెడ్డి, ఆర్ , బి ఈఈ భావ్ సింగ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




పర్యావరణ పరిరక్షణలో 'సుల్తాన్‌పూర్' ఆదర్శం
ప్లాస్టిక్ రహిత గ్రామంగా సరికొత్త రికార్డు
పాఠశాల నుంచే మార్పునకు శ్రీకారం..
ఇతర గ్రామాలకు స్ఫూర్తి
ఏఐ ఆధారిత ఫోటో
12

# పర్యావరణ పరిరక్షణలో 'సుల్తాన్‌పూర్' ఆదర్శం

# బీసీ రక్షణ చట్టం అమలు చేయాలి

## పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):**



రాష్ట్రంలో వెనుకబడిన తరగతులపై జరుగుతున్న దాడులను అరికట్టేం దుకు ప్రత్యేకంగా బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఉపాధ్యక్షుడు కొండి సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు బీసీలపై సామాజిక దాడులు, బహిష్కరణలు, వేధింపులు, హత్యలు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో చోటుచేసుకున్న ఘటనలు, ఎన్నికల సమయంలో కిడ్నాప్‌లు, బెదిరింపులు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిపై జరిగిన ఘటనలు, అలాగే కుమ్మర మల్లన్న జాతరలో జరిగిన పసికందు హత్య వంటి సంఘటనలు బీసీల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే బీసీ రక్షణ చట్టం సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణలో కూడా అదే విధంగా చట్టం తీసుకువచ్చి బీసీ వర్గాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గీర్వాణి పాఠశాలలో ముందస్తు హోళి పండుగ వేడుకలు



**చొప్పదండి, మార్చి 2 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి గీర్వాణి విద్యాలయంలో సోమవారం ఘనంగా హోళి పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో హోళి పండగ ఒకటని, ఈ పండుగను ప్రేమ, ఐక్యత, సంతోషానికి సంకేతంగా భావించి, చిన్న, పెద్దా తేడా లేకుండా అందరూ ఒకటనే భావంతో రంగులు జల్లుకుంటూ జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులందరూ రంగులు జల్లుకుంటూ సంతోషంతో ,ఆనందంగా ఆడి పాడారు. పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, సత్తినేని శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ నిషేధాజ్ఞలు



**వేములవాడ, మార్చి 2 (ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ప్రజా శాంతి, భద్రత మరియు ప్రశాంతతను కాపాడుటకు పోలీస్ చట్టం, 1861 లోని రూల్ 30 ప్రకారం జారీ చేయబడిన నిషేధాజ్ఞలను వేములవాడ టౌన్ పోలీస్ పరిధిలో కఠినంగా అమలు చేయబడును. ఈ ఆదేశాలు 01-03-2026 తేదీ 00:00 గంటల నుండి 31-03-2026 తేదీ 24:00 గంటల వరకు అమల్లో ఉంటాయి. సంబంధిత సబ్-డివిజనల్ పోలీస్ అధికారి లేదా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అనుమతి లేకుండా ఎటువంటి ప్రజా సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించరాదు. ఖడ్గాలు, కత్తులు, ఈటెలు, కర్రలు (జెండాలతో లేదా లేకుండా), తుపాకులు, పేలుడు పదార్థాలు మరియు ఇతర ప్రమాదకర ఆయుధాలను తీసుకెళ్లడం. ప్రజా రహదారులు లేదా ప్రజా స్థలాల్లో గుంపులుగా చేరి శాంతిభద్రతలకు భంగం కలిగించడం లేదా ప్రజలకు అసౌకర్యం కలిగించడం. అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు, డీజేలు, మైకులు ఉపయోగించడం; పాటలు, ప్రసంగాలు ప్రసారం చేయడం.వాహనాల ద్వారా హారన్ వినియోగించి ప్రకటనలు చేయడం. అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ చట్టం, 1861 రూల్ 30 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి శాంతి భద్రతలను పరిరక్షించగలరు. వేములవాడ, పట్టణ, సి.ఐ తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ, టీ షర్ట్స్ వితరణ





15) **ఎండపల్లి, మార్చి 2 (ప్రజాజ్యోతి):**

పాఠశాల విద్యార్థులకు విద్యా అభిమానులు సామాజిక సేవకులు ఉచితంగా సైకిళ్ల పంపిణీ,టీ షర్ట్స్ వితరణ, చేసి విద్యార్థులకు చేయూతనిచ్చారు. మండలంలోని గుల్లకోట, గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో,గ్రామ నివాసులు, సామాజిక సేవకులు, కల్వాల గంగాధర్ రావు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలని లక్ష్యంతో గ్రామంలోని సుదూర ప్రాంతం నుండి నడుచుకుంటూ పాఠశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు కష్టాలను తగ్గించడం చదివిన ప్రోత్సహించడం కోసం ఉన్నత పాఠశాల చెందిన సుమారుగా మూడు లక్షల 50 వేల విలువగల 35 ఉచిత సైకిళ్లు అలాగే ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు 12 సైకిళ్ళు, ఉచితంగా అందించి చేయూత నిచ్చారు అలాగే మరో సామాజిక సేవకులు సాన జయకర్ 60 వేల విలువగల 200 టీషర్ట్స్ ను ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ప్రముఖుల చేతుల మీదుగా అందించారు,ఈ కార్యక్రమంలో సాన లక్ష్మణ్ సాన మారుతి,సానఆంజనేయులు మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ మాజీ సర్పంచ్ పొన్నం తిరుపతి మాజీ ఉపసర్పంచ్ బిసగోని శ్రీనివాస్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధ్యావ మహిపాల్ రెడ్డి ముదిగంటి రమణారెడ్డి ,జల్లెల కనకయ్య, వనం భీమరాజు, భూసారపు రవి, వనం నాగరాజు, బుర్ర విజయ్, జక్కుల స్వామి, బుర్ర సాయికుమార్, చుంచు మల్లేశం, వనం రమణయ్య, గొల్లపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు,కాగా సైకిల్లు, టీషర్ట్స్ అందుకున్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేస్తూ,పంపిణీ చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహనీయుల జీవితాలు వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకం

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):**



మహనీయుల జీవితాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, వారి జీవన ప్రయాణం నుంచి అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలు నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డీసీపీ రాంరెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీపాదరావు చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో జన్మించి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయ నాయకుడు దుద్దిల్ల శ్రీపాదరావు అని తెలిపారు. న్యాయవాదిగా సేవలు అందిస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి ప్రవేశించి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ పదవివరకు ప్రజల ఆశీస్సులతో ఎదిగారని కొనియాడారు. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసేవలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలను నిర్వహించడం ద్వారా వారి జీవిత విశేషాలను కొత్త తరాలకు పరిచయం చేయడంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రేరణ లభిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం స్థానిక ప్రముఖుల జయంతులను అధికారికంగా నిర్వహించడం సంతోషకర విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువకునిపై దాడి నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ధర్నా...

**జగిత్యాల రూరల్, మార్చి 2 (ప్రజాజ్యోతి):**



మాదిగ యువకుని పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధూమాల గంగారం మాట్లాడుతూ మల్యాల మండలంలోని లంబడి పల్లి గ్రామానికి చెందిన ఏనుగందుల అనిల్ అనే మాదిగ యువకుని పై కరీంనగర్ జిల్లా కు చెందిన అమ్మాయి తండ్రి, బంధువులు కలిసి మూకుమ్మడిగా కత్తులతో బండరాళ్లతో దాడి చేశారని ఎమ్మార్పీఎస్, జగిత్యాల జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు,జగిత్యాల జిల్లా మల్యాల మండలం లంబాడి పల్లి కి గ్రామానికి చెందిన ఎలగందుల అనిల్ మాదిగ, యాదవ కులానికి చెందిన అమ్మాయి కులాంతర వివాహం చేసుకోగా, వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి రక్షణ కోరారు, ఇట్టి విషయంలో మల్యాల ఎస్ఐ అబ్బాయికి, అమ్మాయికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ మేజరు అందులో ,ప్రెగ్నెంట్ అమ్మాయిని సఖి సెంటర్ కు పంపించారని, రెండు రోజుల నుండి అమ్మాయి నాన్న , కుటుంబ సభ్యులతో పాటు వారి బంధువులు రెక్కీ నిర్వహిస్తున్నట్లు సఖి సెంటర్ సిబ్బంది మల్యాల ఎస్ఐ కిసమాచారం ఇచ్చిన,ఇట్టి విషయంలో మల్యాల ఎస్ఐ కుల వివక్ష తో ప్రదర్శించారని, ఎస్ఐ పై పూర్తి విచారణ జరిపి ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, ఇట్టి విషయంలో మందకృష్ణ మాదిగ జగిత్యాల కు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి. బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ మాదిగ, నేషనల్ వుమెన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో నక్క గంగారం, సీనియర్ నాయకులు దుమాల, రూరల్ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ ,గంగాధర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బోల్లె అనిల్ మాదిగ, జగిత్యాల నియోజక వర్గం ఇన్చార్జి, బొల్లారం దివాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యదర్శి, సంగేపు ముత్తు, నియోజకవర్గ కో ఇన్చార్జి పోడేటి సునీల్ మాదిగ, మల్యాల మండల అధ్యక్షులు ముప్పారపు రామస్వామి మాదిగ, అంబేద్కర్ సంగం కార్యదర్శి గజ్జల రాజు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

సుల్తానాబాద్ మార్చి 2 (ప్రజా జ్యోతి)



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని నెహ్రూ విగ్రహం సమీపంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేసిన విశిష్ట నాయకుడని కొనియాడారు. శాసనసభ స్పీకర్‌గా ఆయన నిష్పక్షపాత ధోరణి, క్రమశిక్షణతో సభను నడిపిన తీరు నేటి తరానికి ఆదర్శమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. యువత ఆయన సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ శ్రీపాదరావు రాజకీయ ప్రస్థానం నిరాడంబరతకు నిదర్శనమన్నారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా ఆయన చిరస్మరణీయుడని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, మార్కెట్ చైర్మన్ మినిపల్ ప్రకాష్ రావు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, పన్నాల రాములు భూషణవ్ సురేష్ గౌడ్, సాయిరీ మహేందర్ కౌన్సిలర్లు చింతల రాజు తొరికొండ ప్రభాకర్ కల్లేపెల్లి జానీ అమ్మిరిసెట్టి రాజలింగం తిరుపతి రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సంసాద్ క్రీడామహోత్సవం ప్రారంబించిన ప్రతాప. రామక్రిష్ణ.

వేములవాడ, తంగళ్ళపల్లి, మార్చి 2 (ప్రజాజ్యోతి):



కరీంనగర్ పార్లమెంట్ మహా క్రీడోత్సవం ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవం లో భాగంగా వేములవాడ నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు కేంద్రమంత్రి బండి సంజయ్, ఆదేశాలతో ఈరోజు వేములవాడ పరిధిలోని ఒకటో వార్డు సాతరాజపల్లి హైస్కూల్లో గ్రౌండ్లో ఆటల పోటీలు ప్రారంభించడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ, చేతుల మీదుగా వాలీబాల్ మరియు కోకో కబడ్డీ లాంటి ఆటలను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ యువతకి దేశీయ క్రీడలు ఆత్మస్థైర్యానికి ఆరోగ్యానికి తొలిమెట్టుగా భావించి 2018 లో ప్రధాని నరేంద్ర మోడీ, దేశం మొత్తం కూడా క్రీడా మహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించుకొని ప్రతి సంవత్సరం కూడా ఈ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను ఒకే రకంగా స్వీకరించి ముందుకు వెళ్లాలని సూచించారు తల్లితండ్రులు పిల్లల చదివే కాకుండా క్రీడలకు కూడా ప్రోత్సహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## గంగాధర మండల రైతులకు వ్యవసాయ అధికారి ఆర్. శ్రీనివాస్ సూచనలు

గంగాధర మార్చ్ 02 (ప్రజా జ్యోతి)

గంగాధర మండల కేంద్రంలో వరి పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీనివాస్ పరిశీలించారు. వరి పంట ప్రస్తుత వాతావరణ పరిస్థితుల రీత్యా అగ్గి తెగులు ప్రాథమిక దశలో ఉంటుందన్నారు. కావున రైతులందరూ అప్రమంతంగా ముందు జాగ్రత్తతో ఉండాలని సూచించారు. దీనికి ఐసొప్రోత్రయోలిన్1.5ఎశ్రీ /లీటర్ నీటికి లేదా కాసుగా మైసిన్ 2ఎశ్రీ/లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఒడ్ల పైన గడ్డి లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.



## స్పెల్ బీ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల సత్తా.....

### విద్యార్థులను అభినందించిన చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ , ప్రిన్సిపల్ కృష్ణప్రియ



సుల్తానాబాద్, మార్చి 2 (ప్రజా జ్యోతి):

రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో మార్చి1న నిజామాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో కేటగిరీ1లో ఎం. సంచిత్, కేటగిరీ 2లో వి. తనీష్ రావు,ఎం.సాహితి పాల్గొన్నారు. 3వ తరగతికి చెందిన ఎం. సంచిత్ రాష్ట్ర స్థాయి స్పెల్ బీ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుని ప్రథమ స్థానంలో నిలిచాడు. కేటగిరీ 2లో వి. తనీష్ రావు, ఎం. సాహితి "రైజింగ్ స్టార్" అవార్డులు దక్కించుకున్నారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన సంచిత్‌కు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక లభించింది. వచ్చే ఆదివారం మార్చి 8న హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజేతలను అభినందిస్తూ వారి పురోగతికి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో వ్యవసాయంపై సదస్సు



తంగళ్ళపల్లి, మార్చి 2 (ప్రజాజ్యోతి):

మండేపల్లి గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎం ఎన్ఎఫ్) లో భాగంగా అయి –సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమ కోఆర్డినేటర్,ప్రకృతి వ్యవసాయ నిపుణులు గారంపల్లి శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్ గారి అధ్యక్షతన మండేపల్లి గ్రామంలోరైతులకి ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా సదస్సు నిర్వహించడంజరిగింది. ఇందులో భాగంగా ఘన,ద్రవ జీవామృతం,కాషాయల తయారీ విధానం తద్వారా పంటల సంరక్షణ వంటి అంశాల పై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ ప్రభుదాస్, ప్రతాపరెడ్డి,శశి ఏఇ ఓ కరుణాకర్,సీఆర్ పీ జమున,జ్యోతి గార్లు రైతులు దుర్గరెడ్డి, శ్రీనివాస్, ఆనంద్,సి ఏ శ్రీనివాస్,కార్యదర్శి ప్రశాంత్,కారోబార్ లచ్చి రెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

### మొదటి సంవత్సరం పరీక్షలకు 97 శాతం హాజరు

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):

జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు ఐదవ రోజు సోమవారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె వివరించిన ప్రకారం, ఐదవ రోజు నిర్వహించిన మొదటి సంవత్సరం గణితం, వృక్షశాస్త్రం, రాజకీయ శాస్త్రం పరీక్షలకు మొత్తం 5,780 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 5,613 మంది పరీక్షలకు హాజరయ్యారు. 167 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. దీనితో ఐదవ రోజు పరీక్షలకు జిల్లాలో మొత్తం 97 శాతం హాజరు నమోదైనట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా కొనసాగినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యవేక్షణ చర్యలు సమర్థవంతంగా అమలు చేసినట్లు అధికారులు తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి, తంగళ్ళపల్లి, మార్చి 2 (ప్రజాజ్యోతి):



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన పి. ఓదెలు తనకు ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 48/38 లో వారసత్వంగా ఒక ఎకరం భూమి ఉందని, ఆ భూమి మరణించిన తన తండ్రి గారి పేరు మీద ఉందని, అట్టి భూమి తన పేరు మీద మార్చి పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మంథని కు రాస్తూ క్షేత్రస్థాయిలో విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణం తిలక్ నగర్ కు చెందిన బి.శ్యామల తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం రంగంపల్లి కు చెందిన కే.కవిత తమ దివ్యంగులమని ఆ కోటాలో తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన బానోతు రాజేష్ నాయక్ సీఎం కప్పు క్రీడా పోటీలలో తన కుమారుడు బానోతు రెడ్యా నాయక్ కు గాయాలయిందని, అతని చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డివైఎస్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# రేవెల్లి గ్రామంలో గ్రామ సభ



చొప్పదండి ,మార్చి 2 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం రేవెల్లి గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. సభలో గ్రామ సమస్యలపై చర్చించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం చేశారు. స్కూలుకు వెళ్ళని మారుతీ అనే విద్యార్థిని కౌన్సిలింగ్ నిర్వహించి రాగంపేట పాఠశాలలో అప్పగించారు. కార్యక్రమంలో సర్పంచ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ ఇరుగురాల అంజయ్య, కార్యదర్శి గంగాజమున, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిధుల డ్రా నిరసిస్తూ పాలకవర్గ సమావేశం బహిష్కరణ



గంభీరావుపేట మార్చి 2 (ప్రజా జ్యోతి):

పాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిధులను డ్రా చేయడం నివసిస్తూ గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సోమవారము పంచాయతీ పాలకవర్గ సమావేశాన్ని బహిష్కరించారు. పాలకవర్గ సభ్యుల ఆమోదం లేకుండా పంచాయతీ నిధుల నుంచి రూ.14 లక్షలు డ్రా చేయడం సరైనది కాదన్నారు. సమావేశ బహిష్కరించిన అనంతరం కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్ తీరుపై పంచాయతీ కార్యాలయం ఎదుట వార్డు సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల పాలన గాడి తప్పుతుందని ఆరోపించారు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో కొందరు చేతివాటం ప్రదర్శించడం విచారకరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీల సర్వతోముఖాభివృద్ధి కై నిధుల వివరాలు ప్రతి ఒక్కరికి తెలియ చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. బహిష్కరించిన వారిలో దేవసాని కృష్ణ, ఏగదండి స్వామి, రెడ్డి మల్ల రాజనర్సు, చిలుక ప్రశాంత్, కరువారి శంకర్, బండి శ్రీమతి, అక్కపల్లి లత, అక్కపల్లి శిరీష ,ఏగ దండి అర్జున్ తోపాటుపలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# భూదాన్ నిర్వాసితులకు శాశ్వత గృహాలు కల్పించాలి

## కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):



ఖమ్మం జిల్లా భూదాన్ భూముల్లో నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడాన్ని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు నామమాత్రపు లీజులతో భూములు కేటాయిస్తున్న ప్రభుత్వాలు పేదల విషయంలో అమానవీయంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఖమ్మం కలెక్టరేట్ సమీపంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో సుమారు 600 కుటుంబాలు వినోబా కాలనీ పేరుతో సంవత్సరాలుగా నివసిస్తున్నప్పటికీ, ముందస్తు సమాచారం లేకుండా ఇండ్లను జేసీబీలతో కూల్చివేయడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. నిర్వాసితులకు తక్షణమే శాశ్వత గృహాలు నిర్మించి ఇవ్వడంతో పాటు ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువు శ్రీపాదరావు





## సీపీ అంబర్ కిషోర్ ఝా

ఎన్టిపిసి, మార్చి 2 (ప్రజాజ్యోతి):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు గారి 89వ జయంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీపాదరావు రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయ నాయకుడిగా, అజాత శత్రువుగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించి ప్రజాసేవలో విశిష్ట స్థానం సంపాదిం చారని తెలిపారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆయన సర్పంచ్‌గా ప్రజా జీవితాన్ని ప్రారంభించి సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా వివిధ పదవుల్లో సేవలందించారని గుర్తుచేశారు. 1983 సంవత్సరం నుంచి వరుస విజయాలతో ప్రజల విశ్వాసాన్ని చాటుకున్న నాయకుడిగా నిలిచారని అన్నారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో నక్సలైట్ల దాడిలో ఆయన మరణించడం రాష్ట్రానికి తీరని లోటుగా మారిం దన్నారు. గ్రామ స్థాయి నుంచి ఎదిగి శాసనసభ స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడిగా శ్రీపాదరావు పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్‌పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ



కరీంనగర్ క్రైం,మార్చి 02,ప్రజాజ్యోతి:

ఓ వ్యక్తి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ద్వారా కనుగొని బాధితుడికి సెల్ ఫోన్ ను సోమవారం అప్పగించారు.సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గంగాధర తిరుపతి అనే వ్యక్తి తన ఒప్పో ఫోనును జనవరి 28న తీగలగుట్టపల్లి గ్రామంలో వెళుతుండగా మార్గం మధ్యలో సెల్ ఫోన్ పోయిం ది. బాధితుడు పోలీసుల సహాయంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెబ్ సైట్ లో పూర్తి వివరాలు పొందుపరచగా పోలీ సులు సెల్ ఫోన్ ను కనుగొని సీఐ ఏ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడు తిరుపతికి సెల్ ఫోన్‌ను అప్పగించారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, మార్చి 2( ప్రజాజ్యోతి )

కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా గారిని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు పూర్తి సహకారం అందిస్తాయని నరేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమాల విజయవంతానికి విస్తృత ప్రచారం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కలెక్టర్ చిత్రా మిశ్రా గారి అనుభవం కరీంనగర్ జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీపాదరావు చేసిన సేవలు మరువలేనివి

తిమ్మాపూర్ మార్చి 2 ( ప్రజాజ్యోతి )



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీ లో నివాసముంటున్న అల్లాడి రఘునాథరావు అలియాస్ చంటి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కుటుంబానికి వీరాభిమాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్ధిల్లా శ్రీపాద రావు జయంతి సందర్భంగా దుద్దిల శ్రీపాదరావు చేసిన అభివృద్ధి అలాగే వారి కుమారుడు దుద్ధిల్లా శ్రీధర్ బాబు చేస్తున్నారని శ్రీవారి కాలినడన మొక్కు చెల్లించుకోవడం జరిగింది.శ్రీపాదరావు మరణంతో ముగిసింది కేవలం జీవితం మాత్రమే అని, ఆయన విలువలు కాదని మంథని ప్రజలు ఇప్పటికీ ఆయన మీద అభిమానాన్ని చాటుకుంటున్నారు. తండ్రి స్ఫూర్తిని ఆయన కుమారుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముందుకు తీసుకెళ్తున్నారు. 1999 నుంచి వరుసగా ఐదుసార్లు మంథని ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విప్‌గా, మంత్రిగా పనిచేసి తనదైన ముద్ర వేశారు. రాష్ట్ర విభజన చట్ట ప్రక్రియలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర అవిర్భావనికి కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖలను నిర్వహిస్తూ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నారు. తండ్రి అందించిన విలువలు, ప్రజల మధ్యే ఉంటూ చేసే రాజకీయం ఆయన నడకలో, నడతలో, పాలనలో ప్రతిబింబిస్తోంది.ఈ సందర్భంగా అల్లాడి రఘునాథరావు పేర్కొన్నారు.

# హమాలీ కార్మికుల లారీ మామూలు పెంచాలి

## జిల్లా కలెక్టర్‌కు ఏఐటీయూసీ వినతిపత్రం

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):

సివిల్ సప్లై శాఖలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు చెల్లిస్తున్న లారీ మామూలును బస్తాకు రూ.1.40 నుంచి రూ.2.50కు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సివిల్ సప్లై జిల్లా మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాల సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా పనులు నిర్వహిస్తున్న హమాలీ కార్మికులకు గత నాలుగేళ్లుగా బస్తాకు రూ.1.40 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. అయితే నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల జీవన వ్యయం అధికమైందని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మామూలు రేట్లు సవరించాల్సిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించి వెంటనే రేట్లు పెంచి హమాలీ కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం. కుమార్, ఎం. తిరుపతి, ఎం. గట్టయ్య, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విస్డం స్కూల్ లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

## న్యూ ఏజ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో

చిగురుమామిడి 2,(ప్రజా జ్యోతి )




అగ్రగామి భారతం కోసం మాజీ రాష్ట్రపతి కలలు గన్న కలలని నిజం చేయడం కోసం ప్రతి విద్యార్థి తమ వంతు కృషి చేయాలని వ్యక్తిత్వ వికాస శిక్షకులు సంపత్.శ్రవణ్ సాగర్ లు అన్నారు . ఈ రోజు చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి గ్రామంలో ఉన్న విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఒక్క రోజు సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ లు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో స్కూల్ లో నీ ఎనిమిది తొమ్మిది .పదవ తరగతి పిల్లలు ఎంతో శ్రద్ధతో పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా శిక్షకులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనలో ఉన్న భయాన్ని తీసివేసి జీవితం లో ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని. ఆ లక్ష్యాన్ని సాధించడానికి సరైన ప్రణాళిక వేసుకోవాలని ముఖ్యంగా పదవ తరగతి పిల్లలు పరీక్షలు అంటే భయాన్ని పక్కకు పెట్టీ ఎక్కువ మార్కులు సాధించడానికి ప్రయత్నించాలని ఉన్నత మైన ర్యాంకు లు సాధించి తమ స్కూల్ కి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు నిజమైన దేశ చరిత్ర తెలుసుకోవాలని ఒకప్పుడు స్వర్ణ యుగంగా పిలవబడిన మన దేశం ప్రపంచానికి సున్నా నీ, ఆయుర్వేదాన్ని, శాస్త్ర చికిత్సను, కట్టడాల నిర్మాణాన్ని ,పరిచయం చేసిన గొప్ప చరిత్ర కలిగిన భారత దేశ చరిత్రని తెలుసుకోవాలని .లక్ష్యాన్ని సాధించే సమయం లో ఎన్నో కష్టాలు భాదాలు అవమానాలు వచ్చిన వెనక్కి తగ్గకుండా ప్రణాళిక ప్రకారం అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని . నిరంతరం నేర్చుకోవాలనే ఆతృత ఉండాలని తల్లి దండ్రుల కష్టాన్ని ఎల్లప్పుడూ మర్చిపోవద్దు అని వాళ్ళు మనకు దైవాలతో సమానం అని మనకోసం వారు అహర్నిశలు ఎండ అనక వాన ఆనక ఏలా కష్టపడుతూ మనల్ని చదివిస్తున్నారు అనే విషయం మర్చిపోవద్దు అని బాగ చదువుకోనీ మీరు అనుకున్న లక్ష్యం సాధించిన నాడు తల్లి దండ్రుల రుణము తీర్చుకున్న వాళ్ళు అవుతారని వ్యక్తి అభివృద్దే దేశ అభివృద్ధి అని .భారత దేశం సంస్కృతి సంప్రదాయాలలో ప్రపంచానికే ఆదర్శం అయిన దేశం అని. భిన్నత్వం లో ఏకత్వం కేవలం మన దేశం లో మాత్రమే కనబడుతుంది అని ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు దేశం కోసం విముక్తి కోసం పోరాడి వారి ప్రాణాలను సైతం అర్పించి మనకు స్వాతంత్ర్యం తీసుకువచ్చారని అలాంటి దేశాన్ని ఆ మహనీయుల ఆశయాలను మనం గౌరవించి దేశాన్ని ప్రపంచం లోనే అగ్రగామిగా నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపక బృందం . పాల్గొన్నారు ఇలాంటి కార్యక్రమం ప్రతి స్కూల్ లో ఏర్పాటు చేస్తే విద్యార్థులకి ఎంతో మేలు కలుగుతుంది అని పిల్లలో చక్కని నడవడిక పెద్దల పట్ల గౌరవం అంతే కాకుండా జీవితం అంతే ఏంటి లక్ష్యాన్ని ఏలా చేరుకోవాలి మన జీవితం లో లక్ష్యం యొక్క ప్రాధాన్యత ఏంటి అని మంచి నాయకత్వ లక్షణాలు అలవడతయని పెద్దల పట్ల గౌరవం మాతృ దేవో భవ ,పితృ దేవో భవ,ఆచార్య దేవో భవ అతిది దేవోభవ ,అన్నదాత సుఖీభవ ,లోకసమస్తా సుఖినోభవంతు అనే భావన పిల్లలో ఏర్పడుతుంది అని ప్రిన్సిపాల్ మోర సత్యనారయణ,కరస్పాండెంట్ కంది సంధ్య పాల్గొన్నారు.

# ఘనంగా శీపాదరావు జయంతి



ముత్తారం మార్చి, 02 (ప్రజా జ్యోతి)

మండలంలోని కేశనపల్లి గ్రామంలో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు కు పూలమాలలతో నివాళులు అర్పించి కేకు కట్ చేసి 89.వ జయంతి కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఎస్సీ సేల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీపాదరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కార్యకర్తలు గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి

కరీంనగర్ బ్యూరో, మార్చి 2( ప్రజాజ్యోతి )

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో గల శ్రీపాదరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



# గెలవాలన్న లక్ష్యమే క్రీడాకారులకు స్ఫూర్తి

రామగిరి, మార్చి 02 (ప్రజాజ్యోతి) :



గెలుపు లక్ష్యంతో ముందుకు సాగిన క్రీడాకారులే ఉన్నత స్థాయిలో రాణించగలరని ఆర్జీ–3 జీఎం ఎస్.మధుసూదన్ అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గత ఐదు రోజులుగా నిర్వహించిన బి జోన్ క్రికెట్ పోటీల ఫైనల్ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేస్తూ ఆయన మాట్లాడారు. క్రీడాకారులు గెలుపుతో ఉప్పొంగి పోకుండా, నిరంతరం తమ ప్రతిభను మెరుగుపరుచుకుం టూ ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థి దశలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇస్తే పోటీ ప్రపంచంలో కూడా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మంథని జేఎన్టీయూ జట్టు విజేతగా నిలిచింది. కిట్స్ జట్టుపై 54 పరుగుల తేడాతో గెలిచి ట్రోఫీని సొంతం చేసుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన మంథని జట్టు 134 పరుగులు చేయగా, హర్ష 36, సురేష్ 34 పరుగులతో జట్టుకు బలాన్నిచ్చారు. అనంతరం కిట్స్ జట్టు 79 పరుగులకు ఆలౌట్ అయింది. వేణు 3, హర్ష 2 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో హర్ష 'మ్యాన్ ఆఫ్ ది ఫైనల్'గా ఎంపికయ్యారు. సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో మంథని జేఎన్టీయూ జట్టు కొండగట్టు జేఎన్టీయూపై 29 పరుగుల తేడాతో గెలవగా, అరవింద్ 93 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచారు. మరో సెమీఫైనల్‌లో హుజురాబాద్ కిట్స్ జట్టు అబ్దుల్ కలాం జట్టును 8 వికెట్లతో ఓడించగా, సృజన్ 64 పరుగులతో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నారు. టోర్నమెంట్‌లో వేణు యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్', అరవింద్ 'ఉత్తమ బ్యాట్స్‌మన్', అద్నాన్ 'ఉత్తమ బౌలర్'గా ఎంపికయ్యారు. కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, పీడీ సునీల్ కుమార్, ఎంపైర్లు రవి, నిఖిల్, సత్య, ఫణీంద్రతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ సైన్యం ఆధ్వర్యంలో చల్లని త్రాగునీటి ఏర్పాటు




ధర్మారం,మార్చి2(ప్రజాజ్యోతి న్యూస్):

వేసవి కాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చత్రపతి శివాజీ సైన్యం ఆధ్వర్యంలో ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో చల్లని త్రాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.గ్రామ ప్రధాన రహదారిపై మట్టి కుండల్లో శుద్ధమైన తాగునీటిని ఏర్పాటు చేసి ప్రయాణికులు,కార్మికులు,స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా శివాజీ సైన్యం సభ్యులు మాట్లాడుతూ,ఎండకాలంలో దాహార్తిని తీర్చేందుకు ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తరచుగా మంచి నీరు తాగాలని సూచించారు.గ్రామ ప్రజలు ఈ సేవను అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కిష్ట నాయక్ నాయక్ తండా పాఠశాలలో హోలీ సంబరాలు



ఎల్లారెడ్డిపేట మార్చ్ 2(ప్రజా జ్యోతి )

ఎల్లారెడ్డిపేట మండలంలోని కిట్టు నాయక్ తండాలో ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యార్థుల విద్యార్థులు రంగ హోలీ నిర్వహించారు. రసాయనాలు వద్దు చెట్ల రసాలే ముద్దు అనే నినాదంతో గోగువు పువ్వుతో తయారుచేసిన రంగులను తేలికపాటి రంగులతో రంగోలి నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌమ్య తెలిపారు. పాఠశాల విద్యార్థులు విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# ప్రజావాణికి164 దరఖాస్తుల రాక

## అర్జీలు స్వీకరించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి2 (ప్రజాజ్యోతి )

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 164 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి,వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 61, గృహ నిర్మాణ శాఖకు 25, జిల్లా పంచాయతీ కార్యాలయం, డీఆర్డీఓకు 13 చొప్పున, సంక్షేమ శాఖకు 09, ఉపాధి కల్పన శాఖకు 08, ఎండీ సెస్ 05, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 04 చొప్పున,ఎక్సైజు శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున, పౌర సరఫరాల శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, ఆర్ అండ్ బీకి రెండు చొప్పున, జిల్లా వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ, నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి 01 చొప్పున వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఆస్పత్రి సిబ్బందికి స్టార్ పెర్ఫార్మర్ అవార్డులు



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):**

జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతినెల పనితీరు ఆధారంగా అందజేస్తున్న స్టార్ పెర్ఫార్మర్ అవార్డులను మార్చి నెలకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో విశిష్ట సేవలు అందించిన ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీ శ్రీమతి ఎన్. మాధవి, శానిటేషన్ స్వీపర్ శ్రీమతి బి. విజయలను వారి విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను స్టార్ పెర్ఫార్మర్ అవార్డులకు ఎంపిక చేసి సత్కరించారు. జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో సేవల నాణ్యత పెంపొందించేందుకు సిబ్బందిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. విధుల్లో అంకితభావంతో పనిచేసే సిబ్బంది ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమునతో పాటు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వాణినికేతన్ హైస్కూల్ లో ముందస్తు హోలీ వేడుకలు



**ఇల్లంతకుంట మార్చ్ 2(ప్రజా జ్యోతి)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హైస్కూల్ లో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారుపాఠశాల ఆవరణలో ఒకరినొకరు రంగులు పూసుకొని అభినందనలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తుంకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హోలీ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం వెల్లి విరియాలని అభిలషించారు విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాజు సంతోష్ రమేష్ సుమంగళి శోభ రేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన లొ హోలీ సంబరాలు!

**శంకరపట్నం, మార్చి 2 ( ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలోని పల్లె దావఖానలో హోలీ సంబరాలు జరుపుకున్నారు హోలీ పండుగను. ప్రజలు రంగులు చల్లుకుంటూ ఒకరినొకరు అభినందించుకుంటూ జరుపుకోవాలని హోలీ పండుగను దేశవ్యాప్తంగా కులమాత పేద ధనిక అనే తేడా లేకుండా జరుపుకునే పండుగ హోలీ పండుగ స్నేహానికి మానవత్వానికి ప్రతీక ఈ పండుగ చెడుపై మంచి సాధించి విజయాన్ని సాంకేతికంగా జరుపుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ సరోజన, సూపర్వైజర్ అనిల్ ఏఎన్ఎం నర్సమ్మ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# పీఎం సంసద్ ఖేల్ మహోత్సవం ఎంతో దోహదం

**కరీంనగర్ టౌన్, మార్చి 2 (ప్రజాజ్యోతి )**



క్రీడాకారుల ప్రతిభను గుర్తించడానికి, చాటి చెప్పడానికి ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని , కేంద్రంలోని మోదీ ప్రభుత్వం క్రీడలను , క్రీడాకారులను ప్రోత్సహించడానికి కట్టుబడి పనిచేస్తుందని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు అన్నారు. ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవంలో భాగంగా సోమవారం రోజున కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియం లో ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడా మహోత్సవ కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, అసెంబ్లీ అసెంబ్లీ కమిటీ సభ్యులు తణుకు సాయి కృష్ణ, కడార్ల విమల్, జాడి బాల్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, నక్క ప్రమోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా పోటీకు డిప్యూటీ మేయర్ సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, కోకో, వాలీబాల్ అథ్లెటిక్స్ క్రీడల పోటీ నిర్వహించడం జరిగింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ లు భూపతి రవీందర్, సౌ గాని కొమురయ్య, చొప్పరి జయశ్రీ, బండ రమణారెడ్డి, , సోమిడి వేణు , ఏపీపీ చంద్ర, మాసం గణేష్, నాంపల్లి రేణుక శ్రీనివాస్, పొన్నం లక్ష్మి మొండయ్య,, కొంపెల్లి శ్వేతా రమన్, గొట్టేముక్కల ఉమారాణి వెంకట రమణ, గుగ్గిళ్ళపు మంజుల రమేష్, కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ వరాల జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 200 మందికి పైగా క్రీడాకారులు, అసెంబ్లీ కార్యకర్తలు కటకం లోకేష్, గుంజేటి శివకుమార్, రమణారెడ్డి, పురం హరి, అడిచర్ల రాజు, సునీత, తేజస్వి, అశ్విని, వినీత్, రమేష్, సూర, సాయినాథ్, శ్రవణ్, నవీన్, శ్రీరాములు, అఖిల్, అక్షయ్, చిట్టిబాబు పైడ రవి, నాంపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ పోటీలలో రన్నర్ గా గంభీరావుపేట క్రీడాకారులు



**గంభీరావుపేట, , మార్చి 2( ప్రజాజ్యోతి )**

ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం (కేలోఇండియా జీతో ఇండియా) కరీంనగర్ పార్లమెంటులోని అసెంబ్లీ వారీగా నిర్వహించిన క్రీడలలో సిరిసిల్ల నియోజకవర్గంలో నిర్వహించిన క్రీడలలో గంభీరావుపేట మండలం నుండి పాల్గొన్న వాలీబాల్ మరియు కబడ్డీ టీం లో రెండు టీం లు రన్నర్ నిల్చారని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ తెలిపారు. కోడె రమేష్ మాట్లాడుతూ, తదుపరి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే మ్యాచ్లలో ఈ రెండు టీంలు పాల్గొంటాయి అని. రన్నర్ గా నిలిచిన వాలీబాల్ టీం మహేందర్ నరేందర్ లింగం భరత్ చరణ్ అర్జున్ కృష్ణ హరికృష్ణ కబడ్డీ టీం మధు నిఖిల్ మహేందర్ స్వామి అజయ్ అభినయ్ వినయ్ రన్నర విజేతలుగా నిలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ కోకన్వీనర్ దేవేందర్ యాదవ్ రాజు పాల్గొన్నారు.

## ఐక్యతతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్దాం

### జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్ ఇండియా

**కోనరావుపేట: మార్చి.02(ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో గల గుడ్ న్యూస్ బాప్టిస్ట్ చర్చ్ లో కోనరావుపేట మండలం పాస్టర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవన్ ఇండియా, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్, హాజరై మాట్లాడుతూ నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న పాస్టర్లు అందరిని కలుపుకొని ముందుకు వెళ్దామని అన్నారు, జిల్లాలో ఉన్న అన్ని మండలాలలో నూతన కమిటీ పర్యటిస్తుందని ప్రతి ఒక్క పాస్టర్ను ఆధ్యాత్మికంగా ప్రోత్సహించి సంఘాల అభివృద్ధికి సహకరించడానికి ప్రభుత్వం తరపున కృషి చేస్తామని అన్నారు, మండలానికి వచ్చిన జిల్లా కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల పాస్టర్లు, జిల్లా కమిటీ... ట్రెజరర్ ప్రభుదాస్, జాయింట్ సెక్రెటరీ జోసెఫ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ అహరోను, జిల్లా మీడియా కన్వీనర్ కులేరి కిషోర్ కుమార్, మండల అసోసియేషన్ అధ్యక్షుడు జోసెఫ్, సీనియర్ పాస్టర్లు పౌల్ , విద్యానందం, ఏసురత్నం, అనిల్, మోషే, తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి నెల సమావేశం ఎందుకు పెట్టలేదు?

**వేములవాడ, , మార్చి 2( ప్రజాజ్యోతి ).**

వేములవాడ మున్సిపల్ పాలకవర్గం తీరుపై స్థానిక బిఆర్ఎస్ కౌన్సిలర్లు మరియు సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు తమను అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో గెలిపిస్తే, ప్రస్తుత పాలకవర్గం ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తోందని వారు విమర్శించారు. ఫిబ్రవరి నెల ముగిసిన మున్సిపల్ సమావేశం ఎందుకు నిర్వహించడం లేదని, అసలు పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి ఒక్క సమావేశం కూడా ఎందుకు పెట్టలేదని నిలదీశారు. వార్డుల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే, వాటిని చర్చించి పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. కేవలం మీడియాలో ప్రచారం చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ, పట్టణ అభివృద్ధిపై లేదని వారు ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ పదవీకాలం విషయంలో 'చెరో రెండున్నర ఏళ్లు' అనే ప్రచారంపై ప్రజలకు వెంటనే స్పష్టత




ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల విషయంలో వెనుకడుగు వేస్తున్న పాలకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు రామతీర్థపు. మాధవి రాజు, వాసాల. లావణ్య, సీనియర్ నాయకులు నిమ్మశెట్టి.విజయ్, వెంగళ.శ్రీకాంత్ గౌడ్, మారం. కుమార్, కొండ.కనుకయ్య, సలీమ్, కందుల. క్రాంతి కుమార్, జోగిని. శంకర్, గూడూరు.మధు, నిమ్మశెట్టి.రాజు, రేగుల.రాజేశం, పబ్బ. మహేష్, మంత.సందీప్, మామిండ్ల.కనకయ్య, గోసుకుల. నరసయ్య, లింగంపల్లి.శ్రీనివాస్, గోపు. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పురపాలక సంఘంలో కొత్త నాయకత్వం బాధ్యతల స్వీకారం

రాయికల్,మార్చి 02 (ప్రజా జ్యోతి)

రాయికల్ మున్సిపాలిటీ లో ఇటీవల జరిగిన చైర్మన్, వైస్-చైర్‌పర్సన్ ఎన్నికల్లో గెలుపొందిన కట్కం రవీందర్ చైర్మన్‌గా, తురగ సౌజన్య వైస్-చైర్‌పర్సన్‌గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రమణ తాజా మాజీ జెడ్పి చైర్పర్సన్ దావా వసంత సురేష్ హాజరై కొత్త కౌన్సిల్ సభ్యులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని, రాయికల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. అనంతరం చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ రాయికల్ మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పట్టణానికి మౌలిక వసతులు కల్పించడం, నిరంతర మంచినీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను పరిష్కరించడం తమ ప్రాధాన్యతగా ఉంటుందని పేర్కొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ క్యాంపులు



నిర్వహిస్తామని, తన సొంత ఖర్చుతో కార్మికులకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, ఒకటో వార్డ్ కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి, మూడో వార్డ్ కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, ఐదో వార్డ్ కౌన్సిలర్ కునారపు మానస, ఆరో వార్డ్ కౌన్సిలర్ వేముల మౌనిక, ఏడవ వార్డ్ కౌన్సిలర్ ఎలిగేటి లతిక, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, 9వ వార్డ్ కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి,పదో వార్డ్ కౌన్సిలర్ మచ్చ గంగ లక్ష్మి,11వ వార్డ్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,12వ వార్డ్ కౌన్సిలర్ కల్లెడ చిన్న ధర్మపురి, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యావేత్తలు, వేదపండితులు, బి.ఎల్.ఓలు, మెప్మా ఆర్పీలు పరిసర గ్రామాల నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# రాచర్ల బాకురుపల్లె వివో బిల్డింగ్ మంజూరి




ఎల్లారెడ్డిపేట మార్చి 2 (ప్రజా జ్యోతి )

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకురుపల్లె గ్రామానికి వివో బిల్డింగ్ మంజూరైనట్లు బాకుర్పల్లె గ్రామ ఉపసర్పంచి రవీందర్ పడిగల రవీందర్ గుప్తా తెలిపారు. ప్రసన్న గ్రూప్ కు 10 లక్షల రూపాయల బిల్డింగ్ మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి కి దొమ్మాట నరసయ్య, సది లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు .ఎల్లారెడ్డిపేట మండలంలో బండలింగంపల్లికి మూడు వివో బిల్డింగులు ,బొప్పాపూర్ కు ఒక వివో బిల్డింగ్ మంజూరు అయినాయి.

# కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత..



ముత్తారం , మార్చి 2 (ప్రజాజ్యోతి):

మండలంలోని లక్కారం గ్రామంలో గత పది రోజుల నుంచి నిర్వహించిన కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ పోటీల్లో మొత్తం 20 జట్లు తలపడ్డాయి. ఈ కేసీఆర్ క్రికెట్ ట్రోఫీని ప్రసాద్, వేణు, ప్రవీణ్,శ్రీనివాస్,సంతోష్ లు ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. పోటాపోటీగా జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఫైనల్ లో జూలపెల్లి మల్లికార్జున జట్టు విన్నర్‌గా,లక్కారం బ్లూస్టార్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా విజేతలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,లక్కారం,జూలపల్లి,బేగంపేట్ సర్పంచ్లు అత్తే చంద్రమౌళి,పోల్ దాసరి సాయికుమార్,మంథని చంటి,మాజీ పి ఎస్ సి చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ విన్నర్ జట్టుకు రూ. 20వేలు,రన్నర్ జట్టుకు రూ. 10వేల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పప్పు చంద్రమౌళి,మాదాసి రమేష్,బర్ల కొమురయ్య సల్లూరి రాజకుమార్, క్రీడాకారులు, తదితరులున్నారు.

# ఉత్తీర్ణులైన విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రదానం



మెట్‌పల్లి, మార్చి 2 (ప్రజా జ్యోతి):

మెట్‌పల్లిలో కరాటే బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బెల్టులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. సోమవారం జె.కె.ఎ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి కుబ్సింగ్ కుంట పార్క్‌లో బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణులైన 31 మంది కరాటే విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్, ఉత్తమ ప్రతిభ పురస్కారాలు కూడా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ఎస్. ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, శారీరక-మానసిక దృఢత్వానికి కరాటే, ఆత్మరక్షణ విద్యలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఈ విద్యలపై ఆసక్తి పెంపొందించుకొని నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జె.కె.ఎ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు, కరాటే మాస్టర్లు నిఖిల్, శ్రేయాన్, కార్తిక్, విద్యార్థుల తల్లిదండ్రులు, శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

# కథలాపూర్‌లో పెద్దపులి కలకలం

## పెద్దపులి అడుగుజాడలు, వేలిముద్రల గుర్తింపు



కథలాపూర్, మార్చి 2(ప్రజాజ్యోతి):

కథలాపూర్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని కలికోట సూరమ్మ చెరువు పంటభూముల్లో పెద్ద పులి సంచరిస్తోందని సోమవారం ఫారెస్ట్ అధికారులకు రైతులు సమాచారం అందించారు. కలికోట గ్రామానికి చెందిన మార్క రాజేశం పంట పొలం వద్ద పెద్దపులి పాదముద్రలు స్థానిక రైతులు గుర్తించారు. పాదముద్రలు ఉన్నాయన్న సమాచారంతో అధికారులు అక్కడకు వెళ్లి పరిసరాలను పరిశీలించి అవి పెద్ద పులి పాదముద్రలుగా నిర్ధారించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా వెళ్లవద్దని, గుంపులుగా వెళ్లాలని అటవీశాఖ సిబ్బంది సూచించారు. ఇక్కడ ఫారెస్ట్ మెట్‌పల్లి రేంజ్ ఆఫీసర్ పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేష్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ ముస్తక్ ఆలీ, బీట్ ఆఫీసర్లు సాయిరాం, శ్రావణ్, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా హెచ్.ఎం. స్పందన



మెట్‌పల్లి, మార్చి 2(ప్రజా జ్యోతి ):

మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పదవి విరమణ పొందిన నేపథ్యంలో కొత్త కమిషనర్‌గా హెచ్.ఎం. స్పందన బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న హెచ్.ఎం. స్పందనకు మెట్‌పల్లి మున్సిపాలిటీకి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణాభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా స్పందన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి మున్సిపల్ సేవలను మరింత మెరుగుపరచేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# మోడల్ స్కూల్ దరఖాస్తుల గడువు పెంపు

ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి, మార్చి 2 (ప్రజాజ్యోతి):

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం రహీమ్ ఖాన్ పెట్ మోడల్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల దరఖాస్తు గడువును ఈనెల 10 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి అడ్మిషన్లతో పాటు ఏడు నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి కూడా దరఖాస్తు గడువు పొడిగించినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు.

# కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు రెండు సంవత్సరాల సేవా పూర్తి

కోరుట్ల, మార్చి 2 (ప్రజాజ్యోతి):




కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తి చేసుకున్న సీఐ బి. సురేష్ బాబు తన సేవా కాలంలో శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేశారు. పట్టణంలో చట్టం-సువ్యవస్థల నిర్వహణ, రోడ్డు భద్రతా చర్యలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, నేరాల నియంత్రణలో కఠిన చర్యలు చేపట్టి ప్రజల ప్రశంసలు పొందారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయడంతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారు. ఆయన సేవలను స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్, మార్చి 2 (ప్రజాజ్యోతి): రంగుల పండుగ హోలీని ప్రజలందరూ శాంతియుతంగా, చట్టబద్ధంగా జరుపుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.హోలీ పండుగ సౌహార్ధానికి,సోదరభావానికి ప్రతీక అని పేర్కొంటూ, జిల్లా ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్,అధిక వేగం,స్టంట్లు పూర్తిగా నిషేధమని తెలిపారు.ఇతరుల అనుమతి లేకుండా రంగులు చల్లడం నేరమని,మహిళలను వేధించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తంగళ్ళపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా



తంగళ్ళపల్లి మార్చి 2(ప్రజా జ్యోతి)

సిపిఐ తంగళ్ళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలో గత 15 సంవత్సరాలుగా జీవిస్తున్న నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సర్వే చేసి ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయల మంజూరు చేసి ఇల్లు కట్టుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు, అంజిరెడ్డి, ప్రకాష్,శంకర్, ఆనందం, రాజయ్య, మల్లవ్వ, పోచవ్వ, అరవింద, అంజలి, అనురాధ,పద్మ పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు..

ముత్తారం మార్చి ,02 (ప్రజా జ్యోతి)



మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇల్లందుల రవీందర్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం రోజువారి కులవృత్తిలో భాగంగా రవీందర్ గౌడ్ తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి తాడిచెట్టు పై నుండి కింద పడి కాలు రెండు దిక్కుల విరిగినట్లు ముఖము, చాతిపై తీవ్ర గాయాల పాలయ్యారు గమనించిన స్థానికులు గాయపడిన రవీందర్ గౌడ్ ను పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ తరలించాలని సూచించగా వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించాగా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం

చొప్పదండి, మార్చి 2 (ప్రజాజ్యోతి):

చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ ( బాలురు)లో మెనూ ప్రకారమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి విద్యార్థికి నిర్దేశించిన మేరకు 150 గ్రాముల రైస్, వారానికి మూడు రోజులు ఎగ్స్ అందిస్తున్నామన్నారు. భోజనం రుచిగా లేదన్న విషయాన్ని విద్యార్థులు తన దృష్టికి గాని, ఉపాధ్యాయుల దృష్టికి గాని తీసుకురాలేదన్నారు.

# కోరా జాన్సన్‌లో 'నెక్సస్' పేరిట జాతీయ సైన్స్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్, మార్చి 2( ప్రజాజ్యోతి )

నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం 'నెక్సస్' పేరిట సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి గారు జ్యోతి ప్రజ్వలన చేసి, సి వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదనంతరం చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు రిబ్బన్ కట్ చేసి విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు మానవ శరీర భాగాలు మరియు వాటి పని విధానం, ఎకో ఫ్రెండ్లీ హౌస్, ప్లాంట్ సెల్, అనిమల్ సెల్, మానవ హృదయం, జేసీబీ ఆధారిత ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ఇరిగేషన్ మోడల్, భూకంప డిటెక్టర్, సోలార్ మొబైల్ ఛార్జింగ్ యూనిట్, రోబో, సైన్స్ మినీ గేమ్స్, సాధారణ యంత్రాలు వంటి





విభిన్న ప్రాజెక్టులను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.విద్యార్థులు జాతీయ సైన్స్ డే ప్రాముఖ్యతతో పాటు సి.వి. రామన్ గారి జీవితం, విజ్ఞాన శాస్త్రానికి చేసిన సేవలపై ప్రసంగాలు చేసి శ్రోతలను మెప్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్సన్ పాఠశాల ప్రిన్సిపాల్ & డైరెక్టర్ హరికృష్ణ, కోరా పాఠశాల ప్రిన్సిపాల్ & డైరెక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, కోరా జాన్సన్ విద్యార్థులు ఇలాంటి వినూత్న నమూనాలను ప్రదర్శించడం ద్వారా విజ్ఞాన శాస్త్రంపై తమ మక్కువను చాటుకున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రదర్శనలు పిల్లల్లోని ప్రతిభాపాటవాలను వెలికితీసి, చదువు పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. కోరా జాన్సన్ విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# బైక్ దొంగలు రిమాండ్‌కు



ఎల్లారెడ్డిపేట, మార్చి 2 (ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి విష్ణు 22 సంవత్సరాల కులం రజక అతని ఇంటి ముందు పెట్టిన బండిని ఎవరో గుర్తులేని దొంగలు ఎత్తుకెళ్లారని దరఖాస్తు చేయగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు .అందులో భాగంగా సోమవారం బండి దొంగిలించిన గుగ్గిళ్ళ నరేష్ (28) బొప్పాపూర్ బొడ్డు నిఖిల్ (20) తిమ్మాపూర్ అని ఇద్దరినీ సోమవారం రోజు పట్టుకున్నారు. నరేష్ గతంలో గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిని దొంగతనం చేసి జైలు కెళ్ళి వచ్చాడని, బొడ్డు నిఖిల్ గతంలో ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్‌లో సెల్‌ఫోన్ దొంగతనం కేసులో జైలుకు వెళ్లి వచ్చాడని వీరిద్దరిని వద్ద నుండి దొంగిలించబడిన బండిని స్వాధీనం అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# మృతుడి కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత

కోనరావుపేట: మార్చి.02(ప్రజా జ్యోతి)

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో గత ఆరు నెల్ల క్రితం అనుముల మహేందర్ అనే వ్యక్తి పొలంలోని ఒడ్లపై ఉన్న గడ్డిని మిషన్ సహాయంతో కోస్తున్న సమయంలో అక్కడే ఉన్న విద్యుత్ తీగలను గ్రహించలేదు. దీనితో గడ్డి కోసే మిషన్ విద్యుత్ తీగలకు తగలడంతో అనుముల మహేందర్ అనే వ్యక్తి అక్కడికక్కడే విద్యుత్ ఘాతానికి గురై మరణించాడు. అట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా సెస్ సహకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి సోమవారం సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మృతుని భార్య మమతకు అందించారు. అనుకోని కారణాలతో విద్యుత్ ఘాతానికి గురైన ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరి స్వప్న ఉపసర్పంచ్ మానుక సత్యం సెస్ ఏఈ దివ్య,నాయకులు తిరుపతి, మానుక రాజు, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మల్యాల మనోజ్ కుమార్, వాళ్యా నాయక్, పారేళ్ల రాజు, దప్పుల శ్రీకాంత్, కదారి శ్రీనివాస్, సెస్ ఏ.ఈ దివ్య, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లైన్ మెన్ రాములు అసిస్టెంట్ హెల్పర్ చందు తదితరులు పాల్గొన్నారు.



# కల్లు గీత కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా

### బీసీ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది... మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.



చిగురుమామిడి, మార్చి 2 (ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం వెనుక బడిన కులాల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ప్రాధాన్యతనిస్తూ వారి ఆర్థికాభివృద్ధి కోసం పాటు పడుతోందని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల కేంద్రములో గతములో తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కింద పడి అంగవైకల్యం పొందిన కల్లు గీత కార్మికుడు బూరుగు సంజీవ్ గౌడ్ కు ఎక్సయిజ్ శాఖ నుండి 5లక్షల రూపాయలు ఎక్సగ్రేషియా అందాయన్నారు. మత్సకార్మికులకు, గీత కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు శాశ్వత అంగ వైకల్యం పొందిన, మరణించిన నష్ట పరిహారాన్ని 5 లక్షలకు పెంచి బాధిత కుటుంబాలను ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడికి కులాల ఆర్థికాభివృద్ధికి చేయూత నిస్తుందని, గీత కార్మికులకు 40 వేలు సేఫ్టీ మోకులు అందజేశారని, ఎక్సగ్రేషియా బకాయిలు 3 కోట్ల 2 లక్షలు విడుదల చేశారన్నారు. త్వరలోనే నేత, గీత కార్మికులకు పెన్షన్లు కూడా మంజూరు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు, గీత కార్మిక సంఘ నాయకులు బందారుపెల్లి రాజు గౌడ్, కక్కెర్ల సంపత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ శ్రీనివాస్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, దూలమిట్ట నర్సింహా రెడ్డి, ముద్రవేణి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ఉపవాసంలోనూ రక్తదానం చేసిన రిపోర్టర్

**మెట్ పల్లి, మార్చి 2 (ప్రజా జ్యోతి ):** ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలో ఉండి కూడా మానవత్వాన్ని ముందుకు తెచ్చి ఓ నిండు ప్రాణాన్ని కాపాడేందుకు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు నినాదం పత్రిక రిపోర్టర్ మహమ్మాద్ వసీం. కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ముస్కాన్ అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరమైంది. డోనర్ కోసం కుటుంబ సభ్యులు సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేయగా, సమాచారం తెలుసుకున్న మెట్పల్లి పట్టణానికి చెందిన నినాదం పత్రిక రిపోర్టర్ మహమ్మాద్ వసీం స్వచ్ఛందంగా స్పందించారు. రంజాన్ ఉపవాసంలో ఉన్నప్పటికీ ఆలస్యం చేయకుండా బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇది ఆయన చేసిన 17వ రక్తదానం కావడం విశేషం. సమాజ సేవ పట్ల తనకున్న నిబద్ధతను మరోసారి చాటుతూ అవసర సమయంలో ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. రక్తదాతల అను సంధాన కర్త ఉదయ్ కుమార్, విలేకరి షౌకత్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, మీడియా మిత్రులు, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు మహమ్మాద్ వసీం గారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రాణదాతగా నిలిచిన మహమ్మాద్ వసీం వంటి యువకులు సమాజానికి ఆదర్శమని పలువురు కొనియాడారు.





## ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్, ప్రముఖ ప్రజానాయకుడు దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద అలాగే సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణా రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయి ప్రజాసేవ నుంచి శాసనసభ స్పీకర్ పదవివరకు ఎదిగి ప్రజాస్వామ్య విలువలను కాపాడిన మహానేతగా శ్రీపాదరావు చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్జునగుట్టలో గుడుంబా తయారీపై

### పోలీసుల దాడి

### 35 లీటర్ల గుడుంబా స్వాధీనం ముగ్గురిపై కేసులు

**పెద్దపల్లి ప్రతినిధి , , మార్చి 2( ప్రజాజ్యోతి )**

గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన ప్రత్యేక దాడుల్లో భాగంగా అర్జునగుట్ట గ్రామంలో కోటపల్లి పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోటపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై రాజశేఖర్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామంలోని అనుమానిత ప్రాంతాల్లో దాడులు చేపట్టగా మొత్తం 35 లీటర్ల నిషేధిత గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేసి తయారీ సామగ్రిని సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆకుదారి అనిల్ వద్ద 10 లీటర్లు, అట్టేలా మల్లయ్య వద్ద 15 లీటర్లు, ఆకుదారి సదువలి వద్ద 10 లీటర్ల గుడుంబా పట్టుబడింది. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, గ్రామాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబా తయారీ వల్ల ప్రజల ఆరోగ్యం, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు, టీజీఎస్పీ కానిస్టేబుళ్లు మల్లేష్, సాయికృష్ణ, నరేష్ పాల్గొన్నారు.



## పేద ప్రజల మనిషి శ్రీపాదరావు



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్, ప్రజానాయకుడు దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌తో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ పదవివరకు ఎదిగిన గొప్ప ప్రజానాయకుడు శ్రీపాదరావు అని కొనియాడారు. పేద ప్రజలు, బడుగు-బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను య-ువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో అవినీతి ఆరోపణలు

### పూర్తి ఆధారాలతో బయటపెడతనన్న ఊట్ల శ్రీను

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):**



పోతారం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను అకస్మాత్తుగా నిలిపివేయడంపై స్థానిక సామాజిక కార్యకర్త ఊట్ల శ్రీను తీవ్ర అనుమానం వ్యక్తం చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవినీతిని వెలుగులోకి తీసుకురావడానికి తాను గ్రామానికి వస్తున్నట్లు తెలిసి పనులను నిలిపివేసినట్లు ఆరోపించారు. పనులు నిర్వహించే రోజునే ప్రజల సమక్షంలో పూర్తి ఆధారాలను వెల్లడించి అవినీతికి పాల్పడిన వారిని బయటపెడతానన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఒక్కో వ్యక్తి పేరుపై సంవత్సరానికి సుమారు రూ.30 వేల వరకు ప్రభుత్వ నిధులను అక్రమంగా దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపిస్తూ, ఆ మొత్తాన్ని ప్రభుత్వానికి తిరిగి వసూలు చేయించే వరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు గ్రామ ప్రజలను మోసం చేస్తూ దోపిడీకి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని అవినీతి సొమ్మును రికవరీ చేసే వరకు వెనుకడుగు వేయనని తెలిపారు. నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిధులు చేరేలా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

## దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి



**రామగిరి, మార్చి 02 (ప్రజాజ్యోతి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సది ఆధ్వర్యంలో ఏర్పాటు కార్యక్రమంలో శ్రీపాదరావు చిత్రపటానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ, దుద్దిళ్ళ శ్రీపాదరావు మంథని ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేసి, తన జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకు అంకితం చేశారని కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోడ్డ బాపన్న, మాజీ జడ్పీటీసీ ఎల్ల రామ్మూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల బొప్పాపూర్ జ్ఞానదీప్ హైస్కూల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలు



**ఎల్లారెడ్డిపేట మార్చ్ 2( ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ ప్రైవేట్ పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఇల్లేందలా గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఎంఈఓ కృష్ణ హరే, శ్రీనివాస్ గౌడ్ ఎస్సై రాహుల్ రెడ్డి చెస్ డైరెక్టర్ కృష్ణ హరి సర్పంచ్ల ఫోరం కన్వీనర్ దొమ్మాట నరసయ్య ,గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్, సహారా బేగం మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు పిల్లలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రైవేట్ సాంగ్స్ ప్రేక్షకులను అలరించాయి.

## సహజ రంగులతో హోలీ వేడుకలు విద్యార్థుల్లో ఆనందోత్సాహం



**వీణవంక, మార్చ్ 2 ( ప్రజాజ్యోతి )**

వీణవంక మండలానికి చెందిన ఎంపీ యుపిఎస్ హిమ్మత్ నగర్ పాఠశాలలో హోలీ పండుగను సహజ సిద్ధమైన గోగి పువ్వులతో తయారు చేసిన రంగులతో ఆనందంగా నిర్వహించారు. పర్యావరణానికి హాని కలగకుండా, ప్రకృతి స్నేహపూర్వకంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరుపుకునే హోలీ పండుగ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రజిత, అంగన్వాడీ టీచర్లు లావణ్య, స్వరూప, ఆయమ్మలు సమ్మక్క, రాధమ్మ, పాఠశాల మరియు అంగన్వాడీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సహజ రంగులతో హోలీ ఆడుతూ విద్యార్థులు ఆనందోత్సాహాలతో మురిసిపోయారు.

## వైభవంగా వేణు గోపాల స్వామి జాతర



రాయికల్, మార్చి 02 (ప్రజా జ్యోతి)

రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో శ్రీ శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయం ద్విదశాబ్ది వార్షికోత్సవం పురస్కరించుకుని ఘనంగా జాతర వేడుకలను నిర్వహించారు. ప్రముఖులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామి కళ్యాణం మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది . బ్రహ్మనోత్తముల వేదమంత్రాలు సాక్షిగా భక్తులు సందోహం నడుమ గోవిందా గోవిందా హరి అనే నామస్మరణ తో ప్రాంగణం మరుమోగగా దేవి దేవతలు భువికి దిగివచ్చే సాక్షాత్కరించినట్లు కన్నుల విందుగా దేవి దేవేరుల కళ్యాణ మహోత్సవం జరిగింది రాయికల్ బోర్నపెల్లి వస్తాపూర్ వడ్డే లింగాపూర్,గ్రామాల తదితర గ్రామల భక్తులు భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మక్కల సాయికుమార్ గ్రామ సర్పంచ్ బానోత్ వనిత ,ఉప సర్పంచ్ అల్లేపు నర్సయ్య, బానోత్ రమేష్,పంతులు చేరుకు మహేశ్వర శర్మ,మెహన్ రావు,ఓరుగంటి వేంకటేశ్వర రావు,అల్లలఅంజిత్ మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ద్వారాలు మూసివేత



బీర్ పూర్, మార్చి 02(ప్రజా జ్యోతి):

బీర్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని చంద్ర గ్రహ ణం సందర్భంగా తాత్కాలికంగా మూసి వేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారిఒక ప్రకటనలో తెలిపారు. నేడు మంగళవారం రోజున సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనున్న నేపథ్యంలో, ఉదయం 9:00 గంటల నుండి ఆలయ ద్వారాలను మూసివేయడం జరుగుతుంది. గ్రహణ కాలం ముగిసిన అనంతరం, ఆలయ శుద్ధి మరియు సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మరుసటి రోజు బుధవారం ఉదయం 7:00 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శన సౌకర్యం కల్పించబడు తుంది. కావున భక్తులు, గ్రామా ప్రజలు ఈ సమయ మార్పును గమ నించి సహకరించవలసిందిగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, అర్చకులు కోరారు.

## లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

కథలాపూర్, మార్చి 2(ప్రజాజ్యోతి):

కథలాపూర్ మండలంలోని గంభీర్పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం స్వామివారి కల్యాణం అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కన్నుల పండువగా సాగింది. స్వామి వారి కల్యాణాన్ని తిలకించిన భక్తులు మంత్రముగ్ధులయ్యారు. అంతకుముందు ఆలయంలో స్వామివారికి తెల్లవారుజాము నుంచే ప్రత్యేకపూజలు, అభిషేకాలు అర్చకులు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి భక్తులు బారులుతీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఆలయకమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం మహా అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు లక్ష్మీనర్సింహస్వామివారికి కట్నకానుకలు సమర్పించారు. మహిళలు స్వామివారికి ఒడి బియ్యాన్ని సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. అలాగే వేములవాడ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ–స్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరా మెరుగుదలకు చర్యలు

### ఏడీఈ వంగల వెంకటనారాయణ



రామగిరి మార్చి 02 (ప్రజాజ్యోతి) :

గ్రామీణ ప్రాంతాల్లో లో వోల్టేజ్ సమస్యలను తగ్గించేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంథని విద్యుత్ ఏడీఈ వంగల వెంకటనారాయణ తెలిపారు. సోమవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన 25 కేవీ మినీ ట్రాన్స్ఫార్మర్‌ను సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, ఏఈ కొరండ్ల మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఈ వంగల వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, లో వోల్టేజ్ సమస్యలు లేకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో అవసరమైన చోట మినీ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు మెరుగైన వోల్టేజ్ అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం పలు అవసరాలను సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు వినతిపత్రం అధికారులకు అందజేశారు. గ్రామంలో కొత్తగా పెద్ద విద్యుత్ పోల్స్, మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయడం, పాడైన పోల్స్ తొలగించడం, ఏబీ కేబుల్ వ్యవస్థ అమలు చేయడం, రత్నాపూర్ ఫీడర్‌ను వేరు చేయడం, అదనంగా మరిన్ని మినీ ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవలిక ప్రశాంత్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, సబ్ ఇంజనీర్ కుమ్మరికుంట సతీష్, లైన్ ఇన్స్పెక్టర్ ఉడుత భూమయ్య, లైన్ మెన్ బంగారు శివకుమార్, ఏఎల్ఎంలు తిప్పిరిశెట్టి రమేష్, ఈశ్వరోజ ప్రభాకర్, స్థానిక నాయకులు సందెవేన కుమార్, భోగి సతీష్, పబ్బ మొగిలి, ఇజ్జగిరి సంపత్, అబ్బా చంద్రయ్య, గుండా చందన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో శ్రీపాదరావు జయంతి వేడుకలు



పెద్దపల్లి ప్రతినిధి (ప్రజాజ్యోతి) మార్చి 02::

మాజీ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశిపాక ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. శ్రీపాదరావు పేదలు, అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరువలేని వని, ఆయన జయంతి వేడుకలను పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదునూరి విజయ్, దొడ్డుపల్లి రాజేష్, అభినయ్, శివ, సన్నీ, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిల్ల శ్రీ పాదరావు 89వ జయంతి వేడుకలు




శంకరపట్నం: మార్చి 2(ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీపాదారావు 89వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎస్. కె. అక్బర్ ఆలీ, శ్రీ పాదారావు సర్పంచ్, ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా పేదలకు సేవలు అందించిన ప్రజా నాయకుడని కొనియాడారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్ ఖాన్, శ్యాంసుందర్, రాజ కొమురయ్య, సముద్రాల శంకర్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియంలో నేషనల్ సైన్స్ డే

తంగళ్ళపల్లి మార్చి 2 (ప్రజా జ్యోతి)





శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం తంగళ్ళపల్లిలో ఘనంగా నేషనల్ సైన్స్ డే కార్యక్రమము నిర్వహించారు. అందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ యొక్క పాత్ర చాలా ముఖ్యమైనదని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంగళ్ళపల్లి సర్పంచ్ లక్ష్మిరాజం పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులు చేసిన సైన్స్ ప్రదర్శనలు మరియు ఎలక్ట్రిక్ కీచబోర్డ్ సాండ్ క్లీనర్ బ్రెయిన్ వాక్యూమ్ క్లీనర్ బ్లడ్ టెస్ట్ కిడ్నీ పని విధానము హార్ట్ పని విధానం నెఫ్రాన్ పని విధానమురేని వాటర్ పని విధానము ఊపిరితిత్తుల పని విధానం అగ్నిపర్వతము వీటన్నింటి గురించి విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో ముందస్తుగా హోలీ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి,సైన్స్ టీ చర్ మమత,కవిత,నవీన,సుస్మిత ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ, సరిత, కీర్తన, శిరీష, సుస్మిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టెక్ ట్రాక్‌తో మొబైల్ ఫోన్ల రికవరీ

### బాధితులకు ఫోన్లు అప్పగించిన మంథని పోలీసులు

మంథని, మార్చి 2 (ప్రజాజ్యోతి):

పట్టణ పరిసర ప్రాంతాల్లో ఇటీవల పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించి బాధితులకు మంథని పోలీసులు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గత నెల రోజులుగా పలువురు తమ మొబైల్ ఫోన్లు తప్పిపోయినట్లు (సీఈఐఆర్) పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేశారు. ఐఎంఈఐ నంబర్ల ఆధారంగా ఫోన్లను బ్లాక్ చేయించి సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. ఈ సమాచారంతో మంథని పోలీసులు సాంకేతిక విధానాల్లో విచారణ చేపట్టి, వివిధ ప్రాంతాల్లో వినియోగంలో ఉన్న మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి గుర్తించారు. అనంతరం స్వాధీనం చేసుకున్న ఫోన్లను యజమానుల వివరాలతో సరిపోల్చి ధృవీకరించిన తర్వాత బాధితులకు అందజేశారు. పోయిన ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై డేగ రమేశ్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఐఎంఈఐ నంబర్‌ను ముందుగానే భద్రపరచుకోవడం అవసరమన్నారు. ఇతరులకు దొరికిన మొబైల్ ఫోన్లను వినియోగించకుండా సమీప పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారం ఉంటే ఇలాంటి కేసులను వేగంగా పరిష్కరించవచ్చని పోలీసులు తెలిపారు.






# లక్ష్యానికి చేరువలో బొగ్గు ఉత్పత్తి

## ఫిబ్రవరి నెల ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఆర్జీ-3 జీఎం మధుసూదన్

**రామగిరి, మార్చి 02 (ప్రజాజ్యోతి) :**

సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఫిబ్రవరి నెల పనితీరు మిశ్రమ ఫలితాలను చూపిస్తోంది. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబాటు ఉన్నప్పటికీ, ఓబీ (మట్టి) వెలికితీతలో మాత్రం మెరుగైన పురోగతి కనిపించింది. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధు-సూదన్, వెల్లడించిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి నెలలో 5.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 4.28 లక్షల టన్నులు మాత్రమే సాధించడం ద్వారా 73 శాతం వద్దే నిలువగా, రవాణా పరంగా 5.29 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరగడం గమనార్హం. కాగ ఓబీ పనుల్లో మాత్రం ప్రగతి సాధించింది. డిపార్ట్‌మెంట్ షావల్స్‌కు నిర్దేశించిన 12 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యాన్ని మించి 13.19 లక్షల క్యూబిక్



మీటర్లు (110%) సాధించగా, ఆఫ్‌లోడింగ్ పనుల్లో కేవలం 52 శాతం మాత్రమే సాధించడంతో మరింత మెరుగుదల అవసర మని స్పష్టమవుతోంది. గనుల వారీగా పరిశీ లిస్తే, ఓసీపీ-2 గని 108 శాతం సాధించి లక్ష్యా న్ని మించగా, ఓసీపీ-1 గని మాత్రం 38 శాతంతో గణనీయంగా వెనుకబడింది. భూగర్భ పరిస్థితులు, విస్తరణ ప్రాజెక్టు లేదా ఆపరేషనల్ సవాళ్ల ప్రభావం ఉండొచ్చు. ఇదిలా ఉండగా అడ్రియాల ప్రాజెక్ట్‌లో లాంగ్‌వాల్ ప్యానల్ సాల్వేజింగ్ పనులు కొనసాగుతున్నాయనీ ఏఎల్పి జీఎం కొలిపాక.నాగేశ్వరరావు తెలిపారు. ఈ పనులు పూర్తయ్యాక ఉత్పత్తి పెరుగుదలకు అవకాశముందని, ఉద్యోగులు భద్రతా ప్రమా ణాలను పాటిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం ఆర్థిక సంవ త్సరం ముగింపుకు సమీపిస్తున్న నేపథ్యంలో మిగిలిన రోజుల్లో ఉత్పత్తి పెంపు కీలకంగా మారింది. వేసవి కాలంలో గనుల్లో పని చేయడం సవాళ్లతో కూడుకున్నది కావడంతో రక్షణ చర్యలు మరింత కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. మొత్తంగా చూస్తే, ఓబీ పనుల్లో పురోగతి ఉన్నప్పటికీ, బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఇంకా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

# ఈ నెల 28న నేషనల్ లోక్ అదాలత్
## ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి సూచన




**శంకరపట్నం. మార్చ్2 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఈ నెల 28న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అవగాహనతో పరిష్కరించుకునేందుకు ఇదే మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ కేసులు, చిన్నపాటి వివాదాలు, కుటుంబ ఆస్తి తగాదాలు కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చున్నారు. దీని ద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు. ముఖ్యంగా ఇరు పక్షాలకు శాశ్వత పరిష్కారం లభించి, గ్రామాల్లో శాంతి సామరస్యం నెలకొంటుందని చెప్పారు. "రాజీమార్గమే రాజమార్గం" అనే భావనతో ముందుకు వచ్చి తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని మండల ప్రజలకు సూచించారు. కోర్టు చుట్టూ తిరుగుతూ కాలయాపన చేయకుండా, ఒకే వేదికపై సమస్యలు ముగించుకోవడం అందరికీ మేలు చేస్తుందని అన్నారు.

# కాచాపూర్ స్ఫూర్తిగా ప్రతి పాఠశాల మెరుగైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### కాచాపూర్ పాఠశాల సిబ్బందిని అభినందించిన కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 2 (ప్రజాజ్యోతి):**

కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా ప్రతి పాఠశాల విద్యార్థులకు మె-రుగ్గా మధ్యాహ్నం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్న భోజనం అందించడంలో మంచి పని తీరు కనపరిచి రాష్ట్రస్థాయి పురస్కారం పొందిన కాచాపూర్ పాఠశాల సిబ్బందిని అభినందించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనం లో భాగంగా ఉత్తమ నిర్వహణ లో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో మధ్యాహ్న భోజనం ఉత్తమంగా నిర్వహిస్తున్న మూడు పాఠశాలలకు రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు లభించగా , అందులో మన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కాచాపూర్ ఉందని, ఇది మన జిల్లాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు అత్యుత్తమంగా ఎండిఎం



నిర్వహణ జరగాలని కోరుతూ పాఠశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పీఎం షేక్, జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

# అల్మాస్పూర్ ఇండ్ల దగ్గర సెల్ టవర్ వద్దు

### ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు



**ఎల్లారెడ్డిపేట మార్చి 2 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు సోమవారం రోజు జన ఆవాసాలలో ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మించవద్దని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. సెల్ టవర్ వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని క్యాన్సర్ వంటి రోగాలు వస్తాయని రేడియేషన్ ప్రభావం అధికంగా ఉంటుందని వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ యజమానికి మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఈరోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టుగా గ్రామ ప్రజలు తెలిపారు .కలెక్టర్ ఇకనైనా చొరవ చూపి ఎయిర్టెల్ టవర్ ను నిర్మించద్దని విజ్ఞప్తి చేశారు.

# రంగసాగర్ గ్రామంలో మత్తు సామ్రాజ్యం

### కాసుల కక్కుర్తిలో అధికారులు..
### కాలగర్భంలో సామాన్యుల ప్రాణాలు!
### యువత భవిష్యత్తు చిన్నాభిన్నం:

**బీర్ పూర్, మార్చి 2 (ప్రజా జ్యోతి):**

అక్కడ చట్టం చుట్టమైంది.. అధికార యంత్రాంగం అక్రమార్కులకు అండగా నిలిచింది. రంగసాగర్ గ్రామంలో గుడుంబా విక్రయాలు ఇప్పుడు ఒక కుటీర పరిశ్రమలా వర్ధిల్లుతున్నాయి. గల్లీ గల్లీలో గుడుంబా ప్యాకెట్లు విచ్చలవిడిగా దొరుకుతుంటే, ఎక్సైజ్ శాఖ మాత్రం అంతా బాగుంది అన్నట్లుగా నటించడం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది.

### అధికారుల అండదండలు..
### మామూళ్ల పండగ!

నల్ల బెల్లం, కుళ్ళిన పండ్లు, ప్రమాదకర రసాయనాలతో తయారవుతున్న ఈ గుడుంబా వెనుక పెద్ద ఎత్తున మామూళ్ల వ్యవహారం నడుస్తోంది. ఎక్సైజ్ అధికారులు అక్రమ తయారీదారులతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుని, దాడుల పేరుతో ముందస్తు సమాచారం ఇస్తూ డ్రామాలు ఆడుతున్నారని





గ్రామస్థులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. పోలీసు యంత్రాంగం కూడా మాకేం పట్టనట్లు వ్యవహరిస్తూ నిద్రమత్తులో జోగుతోంది. ఎక్సైజ్ అధికారులు అక్రమ వ్యాపారుల దగ్గర నెలవారీ మామూళ్లకు అలవాటు పడి కళ్లు మూసుకున్నారనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి.

### యువత భవిష్యత్తు చిన్నాభిన్నం:

మత్తుకు బానిసలవుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును బూడిద చేసుకుంటున్నారు. కూలి పనులకు వెళ్లే పేదలు తమ సంపాదనంతా గుడుంబాకే తగలేస్తుండటంతో అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. కిడ్నీలు పాడై, కాలేయం దెబ్బతిని అకాల మరణాలు సంభవిస్తున్నా అధికారుల గుండె కరగడం లేదు.

### ప్రజా ఆగ్రహం:

మా గ్రామంలో గుడుంబాను అరికట్టలేరా? లేక మీకు అందుతున్న వాటాల కోసం ఊరుకుంటున్నారా? అంటూ గ్రామ మహిళలు అధికారులను నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రంగసాగర్ గ్రామాన్ని గుడుంబా రహిత గ్రామం చేయాలని, అక్రమ వ్యాపారులకు సహకరిస్తున్న అధికారులపై విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇసుక డంప్‌లపై మైనింగ్ శాఖ దాడులు

### సినిమా రేంజ్‌లో అధికారుల దాడులు
### అధికారుల రాకతో అక్రమార్కుల పరుగులు
### వందల ట్రిపుల్లో ఇసుక సీజ్

**కథలాపూర్, మార్చి 2(ప్రజాజ్యోతి):**

కథలాపూర్ మండలంలో ఇసుక మాఫియాపై మైనింగ్ డిపార్ట్మెంట్ ఉక్కుపాదం మోపుతున్నది. గ్రామ శివారుల్లో అక్రమంగా ఇసుక నిల్వలను ఏర్పాటు చేశారని విషయం తెలుసుకున్న సోమవారం మైనింగ్ శాఖ అధికారులు సోమవారం అక్రమ ఇసుక డంప్‌లపై సినిమా రేంజ్‌లో దాడులు నిర్వహించారు. మండల వ్యాప్తంగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆకస్మికంగా ఒకేసారి పలుచోట్ల దాడులు జరపడంతో అక్రమ దందాదారులు ఉలిక్కిపడ్డారు. అధికారుల రాకను గమనించిన అక్రమార్కులు అక్కడినుండి ట్రాక్టర్లతో పరుగులు తీశారు. గత కొన్నిరోజులుగా రాత్రివేళల్లో అక్రమంగా ఇసుక తరలింపులు జరుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు దాడుల్లో దాదాపు 200 ట్రిప్పుల ఇసుకను పట్టుకున్నట్లు మైనింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఇసుక నిల్వలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అక్రమ ఇసుక దందాపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. దాడుల్లో మైనింగ్ జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్, అధికారులు, జీపిఓ ఉన్నారు.



# వేసవిలో సాగునీటి భరోసా

## ఎమ్మెల్యే ముందస్తు ప్రణాళికతో సాగునీటి అందుబాటు

## కాలువల ద్వారా నీరు విడుదల రైతుల్లో హర్షం



**కొడిమ్యాల, మార్చి 02 (ప్రజాజ్యోతి):**

మండువేసవిలో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకుని మండలంలోని పోతారం చెరువును నీటితో నింపించి, కాలువల ద్వారా నీటిని విడుదల చేయించారు. దీంతో రైతులకు గణనీయమైన ఊరట లభించగా, పంటల సాగుకు భరోసా ఏర్పడింది. చెరువు నిండటంతో గ్రామ పరిసర ప్రాంతాల్లోని సాగుభూములకు నీరు అందుబాటులోకి వచ్చిందని రైతులు తెలిపారు. వేసవిలో పంటలు ఎండిపోతాయనే ఆందోళన తొలగిపోయిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం రైతులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఎమ్మెల్యే సత్యం ఫోటోకు పాలాభిషేకం నిర్వహించారు. గత పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పాలనలో సాగునీటి సమస్యలు ఎదురయ్యాయని, ప్రస్తుతం చెరువు నిండటంతో పంటలపై నమ్మకం పెరిగిందన్నారు. ఎమ్మెల్యే సత్యం తీసుకున్న ముందస్తు చర్యల వల్లే ఇది సాధ్యమైందని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండూరు రాజేష్, మండల అధ్యక్షులు నారాయణ, గ్రామ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ తూమ్ రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి



**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 2**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత మొదటిసారి ఎమ్మార్వో తుమ్ రవీందర్ . కలవడం జరిగిందని భవిష్యత్తులో లింగాపూర్ గ్రామానికి సంబంధించిన భూమి సమస్యలు .ఇతరత్రామీ సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని కోరడం జరిగిందని నిమ్మరాజుల రజిని రవి అన్నారు వారి వెంట పల్లికొండ తిరుపతి పిట్టల రాములు గుర్రం రాజలింగు అరకూటి నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవతా విలువలకు నిదర్శనం

## మల్యాల రాధమ్మ కుటుంబానికి కృతజ్ఞత సర్టిఫికెట్ అందజేత

**రామగిరి, మార్చి 02 (ప్రజాజ్యోతి) :**



కల్వచర్ల గ్రామానికి చెందిన మల్యాల రాధమ్మ కుటుంబం తీసుకున్న మానవతా దృక్పథ నిర్ణయాన్ని ప్రశంసిస్తూ వారికి కృతజ్ఞతా సర్టిఫికెట్ అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటెనరీ కాలనీ ఆధ్వర్యంలో, క్లబ్ డైరెక్టర్ మరియు మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి సమన్వయంతో, సదాశయ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, మానవతా విలువలను ప్రతిబింబించేలా మల్యాల రాధమ్మ కుటుంబం తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఇలాంటి సేవా భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మల్యాల రాధమ్మ కుమారులు శ్రీనివాస్, గణపతి, రాంశంకర్, కృష్ణమూర్తి తదితర కుటుంబ సభ్యులను సన్మానించి కృతజ్ఞతా సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమానికి శ్రీనివాస్, కటా రాజేందర్, సమ్మయ్య తదితరులు హాజరై కుటుంబాన్ని

# పర్యావరణ పరిరక్షణలో 'సుల్తాన్‌పూర్' ఆదర్శం

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా సరికొత్త రికార్డు

## పాఠశాల నుంచే మార్పునకు శ్రీకారం..

## ఇతర గ్రామాలకు స్ఫూర్తి




**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 02 (ప్రజాజ్యోతి):**

నేటి ఆధునిక కాలంలో ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని కబళిస్తున్న వేళ, పెద్దపల్లి జిల్లాలోని సుల్తాన్‌పూర్ గ్రామం ఒక వెలుగు దివ్వెలా నిలుస్తోంది. ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యం తోడైతే ఎలాంటి మార్పునైనా తీసుకురావచ్చని ఈ గ్రామ ప్రజలు నిరూపిస్తున్నారు. గ్రామాన్ని, స్థానిక పాఠశాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ విప్లవాత్మక మార్పుకు స్థానిక ప్రభుత్వ పాఠశాల వేదికైంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై గ్రామంలో విస్తృత అవగాహన కల్పించారు.

### స్టీల్ బాటిల్స్ వినియోగం:

విద్యార్థులు ప్లాస్టిక్ బాటిళ్లకు స్వస్తి చెప్పి స్టీల్ బాటిళ్లను వాడటం అలవాటు చేసుకున్నారు.

**ప్లాస్టిక్ కలెక్షన్:** పాఠశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తే వెంటనే వాటిని సేకరించి రీసైక్లింగ్‌కు పంపేలా విద్యార్థులు చొరవ చూపుతున్నారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులను వాడాలని ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు.

### గ్రామస్తుల ఐక్యత - ప్లాస్టిక్ ముక్త సుల్తాన్‌పూర్

కేవలం పాఠశాలకే పరిమితం కాకుండా, ఈ ఉద్యమం గ్రామం మొత్తానికి విస్తరించింది. గ్రామ సభలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం విశేషం. దుకాణాల్లో మార్పు: గ్రామంలోని కిరాణా దుకాణాలు, హోటళ్లలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పూర్తిగా నిలిపివేశారు.

### శుభకార్యాల్లో నిబంధనలు:

పెళ్లిళ్లు, ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్ల స్థానంలో స్టీల్ వస్తువులను లేదా విస్తరాకులను వాడుతున్నారు.

**డస్ట్ బిన్ల ఏర్పాటు:** ప్రతి వీధిలోనూ పొడి, తడి చెత్తను వేరు చేసేలా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి పారిశుద్ధ్యానికి పెద్దపీట వేశారు. పర్యావరణ హితమే లక్ష్యంగా సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ తీసుకున్న నిర్ణయాలను జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు. ఇతర



గ్రామాల సర్పంచులు, పాలకవర్గాలు కూడా సుల్తాన్‌పూర్‌ను సందర్శించి ఇక్కడి పద్ధతులను తమ గ్రామాల్లో అమలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మా గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చుకోవడం మా అందరి బాధ్యతగా భావించాం. ముఖ్యంగా విద్యార్థుల చొరవ మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, నేలను అందించడమే మా లక్ష్యం.

### గ్రామ ప్రతినిధి.

పర్యావరణ పరిరక్షణలో చిన్న గ్రామమైనా పెద్ద మార్పును చూపిస్తున్న సుల్తాన్‌పూర్, స్వచ్ఛ భారత్ స్ఫూర్తికి నిలువుటద్దంగా నిలుస్తోంది.

# రోడ్డు మధ్య ట్రాన్స్‌ఫార్మర్ల తొలగింపునకు విజ్ఞప్తి

**కోరుట్ల, మార్చి 2 (ప్రజాజ్యోతి):**

కోరుట్ల పట్టణంలో 21వ వార్డు పరిధిలో రోడ్డుమధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తక్షణం తొలగించాలని కౌన్సిలర్ షహనాజ్ సుల్తానా రిజ్వాన్ విద్యుత్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. బిలాల్‌పుర ముజలాఫ మస్జిద్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటంతో ప్రమాదకరంగా మారుతున్నాయని, వాహన రాకపోకలకు కూడా ఆటంకం కలుగుతోందని ఆమె పేర్కొన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లను సురక్షిత ప్రదేశానికి మార్చాలని కోరారు.



# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్‌లో "అనంతార" వార్షికోత్సవం



**కరీంనగర్ టౌన్, మార్చి 2 (ప్రజాజ్యోతి )**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ క్యాంపస్)లో "అనంతార" పేరుతో పాఠశాల వార్షికోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల ప్రారంభానికి ముందు సరస్వతి మాత విగ్రహానికి పూజ నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవాటు చేసుకొని విద్యలో ప్రతిభ కనబరచాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి చదువుపై దృష్టి పెట్టేలా మార్గనిర్దేశనం చేయాలని కోరారు. సాంకేతిక రంగంలో భారతదేశం సాధిస్తున్న ప్రగతిని ప్రస్తావిస్తూ విద్యార్థులు విశ్లేషణాత్మకంగా అభ్యసించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.